KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

## నేటిమాట



"బాధే.. బలవంతుడిని చేస్తుంది.. వైఫల్యమే వివేకాన్ని నేర్పుతుంది...


- షేక్స్పియర్

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 | సంచిక :28 | శనివారం ,28 డిసెంబర్ 2024 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 | వెల: 3 రూ/-

## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

హైదరాబాద్,27 డిసెంబర్( క్రాంతి న్యూస్ ): టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ నేడు రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు.



2లో

## అల్లు అర్జున్ A11 అయినప్పుడు..

### రేవంత్ రెడ్డి కూడా A11 అవ్వాలి కదా

: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



3లో

## ఎన్నికలు ఎలా పెడతావో చూస్తా - కవిత

హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): తెలంగాణ రాజకీయాలు రోజురోజుకు కీలకంగా మారుతున్నాయి. అధికారి ప్రతిపక్షాల మధ్య ప్రతి రోజూ ఏదో ఒక అంశంలో మాటల యుద్ధాలు జరుగుతూనే ఉన్నాయి. కాగా తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత.. కాంగ్రెస్ ప్రభుత్వానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బీసీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని అన్నారు.



2లో

## అనవసరంగా బీఆర్ఎస్‌ను వీడాము...

### కాంగ్రెస్ లో చేరిన నేతలు



హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతిన్యూస్): బీఆర్ఎస్‌లో పదేళ్లపాటు అధికారం అనుభవించిన ఆ నేతలు.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏకచత్రాధిపత్యం కొనసాగించారు. ఐతే 2023 ఎన్నికల ముందు కారు పార్టీని వీడి.. అధికార కాంగ్రెస్‌లో చేరారు. ఐతే ఇప్పుడు హస్తం పార్టీలో వారికి ఎలాంటి ప్రాధాన్యత దక్కడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి.. రెండు దఫాలు మంత్రిగా పనిచేసిన ఇంద్రకరణ్ రెడ్డితో పాటు.. ముథోల్, ఖానాపూర్, బోథ్, సిర్పూర్ ఎమ్మెల్యేలుగా పనిచేసిన విఠల్ రెడ్డి, రేఖా నాయక్, రాథోడ్ బాపూరావు, కోనేరు కోనప్పతో పాటు.. మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి.. కాంగ్రెస్ గూటికి చేరిపోయారు.

రేఖానాయక్ అసెంబ్లీ ఎన్నికల టైమ్‌లోనే జంప్ చేయగా.. మిగిలిన నేతలు పార్లమెంట్ ఎన్నికల సమయంలో కారును వదిలి కాంగ్రెస్‌లో చేరారు. కీలక నేతలు చేరారు.. పార్టీ స్ట్రాంగ్ అవుతుంది.. చేరిన నేతలు స్ట్రాంగ్ అవుతారు అనుకుంటే.. అనుకున్నది ఒకటి.. అవుతోంది ఒకటి అన్నట్లుగా సీన్ కనిపిస్తుందనే చర్చ జరుగుతోంది. ఈ నేతలు ఎక్కడా కనిపించకపోవడం.. కొత్త చర్చకు కారణం అవుతోంది.

2లో

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి సెలవు లేదు

### : ప్రభుత్వ నిర్ణయంపై విమర్శలు

హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన 2025 సంవత్సరం సెలవుల క్యాలెండర్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని (జూన్ 2) సెలవు దినంగా పేర్కొనకపోవడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఇది రాష్ట్ర ప్రజల్లో నిరాశను కలిగించడమే కాకుండా, రాజకీయ పార్టీల, సామాజిక కార్యకర్తల నుంచి తీవ్ర విమర్శలకు గురి అవుతోంది.

జూన్ 2, 2014న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించడంతో, ఈ రోజు తెలంగాణ ప్రజలకు ప్రత్యేకమైంది.



ANNEXURE – I

GENERAL HOLIDAYS - 2025

| Sl. No. | OCCASION/FESTIVAL | DATE | DAY | SAKA-ERA |
|---|---|---|---|---|
| 1 | NEW YEAR DAY | 01-01-2025 | WEDNESDAY | PAUSHA 11-1946 |
| 2 | BHOGI | 13-01-2025 | MONDAY | PAUSHA 23-1946 |
| 3 | SANKRANTI / PONGAL | 14-01-2025 | TUESDAY | PAUSHA 24-1946 |
| 4 | REPUBLIC DAY | 26-01-2025 | SUNDAY | MAGHA 06-1946 |
| 5 | MAHA SHIVARATRI | 26-02-2025 | WEDNESDAY | PHALGUNA 07-1946 |
| 6 | HOLI | 14-03-2025 | FRIDAY | PHALGUNA 23-1946 |
| 7 | UGADI | 30-03-2025 | SUNDAY | CHAITHRA 09-1947 |
| 8 | EID UL FITR (RAMZAN) | 31-03-2025 | MONDAY | CHAITHRA 10-1947 |
| 9 | FOLLOWING DAY OF RAMZAN | 01-04-2025 | TUESDAY | CHAITHRA 11-1947 |
| 10 | BABU JAGJIVAN RAM'S BIRTHDAY | 05-04-2025 | SATURDAY | CHAITHRA 15-1947 |
| 11 | SRI RAMA NAVAMI | 06-04-2025 | SUNDAY | CHAITHRA 16-1947 |
| 12 | DR.B.R. AMBEDKAR'S BIRTHDAY | 14-04-2025 | MONDAY | CHAITHRA 24-1947 |
| 13 | GOOD FRIDAY | 18-04-2025 | FRIDAY | CHAITHRA 28-1947 |
| 14 | EIDUL AZHA (BAKRID) | 07-06-2025 | SATURDAY | JYAISHTHA 17-1947 |
| 15 | SHAHADAT IMAM HUSSAIN (R.A) 10th MOHARAM | 06-07-2025 | SUNDAY | ASHADHA 15-1947 |
| 16 | BONALU | 21-07-2025 | MONDAY | ASHADHA 30-1947 |
| 17 | INDEPENDENCE DAY | 15-08-2025 | FRIDAY | SRAVANA 24-1947 |
| 18 | SRI KRISHNA ASTAMI (as per Srivaishnava Agamam) | 16-08-2025 | SATURDAY | SRAVANA 25-1947 |
| 19 | VINAYAKA CHAVITHI | 27-08-2025 | WEDNESDAY | BHADRA 05-1947 |
| 20 | EID MILADUN NABI | 05-09-2025 | FRIDAY | BHADRA 14-1947 |
| 21 | BATHUKAMMA STARTING DAY | 21-09-2025 | SUNDAY | BHADRA 30-1947 |
| 22 | MAHATMA GANDHI JAYANTHI / VIJAYA DASAMI | 02-10-2025 | THURSDAY | ASVINA 10-1947 |
| 23 | FOLLOWING DAY OF VIJAYA DASAMI | 03-10-2025 | FRIDAY | ASVINA 11-1947 |
| 24 | DEEPAVALI | 20-10-2025 | MONDAY | ASVINA 28-1947 |
| 25 | KARTIKA PURNIMA / GURU NANAK'S JAYANTHI | 05-11-2025 | WEDNESDAY | KARTIKA 14-1947 |
| [illegible] | CHRISTMAS | 25-12-2025 | THURSDAY | PAUSHA 04-1947 |
| [illegible] | FOLLOWING DAY OF CHRISTMAS (BOXING DAY) | 26-12-2025 | FRIDAY | PAUSHA 05-1947 |

SANTHI KUMARI
CHIEF SECRETARY TO GOVERNMENT

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

2లో

## నోరెత్తని టాలీవుడ్ ?

ఈ సమావేశంలో టిక్కెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలను అనుమతించబోమని రేవంత్ రెడ్డి తెగేసి చెప్పినట్లు తెలిసింది. అయినా సరే టాలీవుడ్ ప్రముఖులు నోరు మెదప లేదు. గతంలో వైసీపీ హయాంలో జగన్ కూడా సినిమా టిక్కెట్ల ధరలను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని టాలీవుడ్ మొత్తం వ్యతిరేకించింది. తాడేపల్లికి టాలీవుడ్ క్యూ కట్టారు.



హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

హైదరాబాద్ సంధ్య థియేటర్ ఘటన తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఇవాళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయిన టాలీవుడ్ పెద్దలు, హీరోలు పలు అంశాల్ని ప్రస్తావించారు. అయితే ఓ కీలక అంశంపై మాత్రం నోరెత్తలేదు. ఈ విషయాన్ని చర్చల తర్వాత బయటికి వచ్చిన ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ దిల్ రాజు స్వయంగా వెల్లడించారు. అయితే ఎందుకు మాట్లాడలేదనే అంశాన్ని మాత్రం ఆయన చెప్పలేదు.

ఇదంతా ఓకే.. మీటింగ్ ఎందుకు పెట్టారు, మీటింగ్ అయ్యాక ఏం మాట్లాడారు అనేదే ఇక్కడ పాయింట్. బెనిఫిట్ షోలు, టికెట్ ధరల కోసం.. అలాగే అల్లు అర్జున్ వ్యవహారం కోసం జరిగిన మీటింగ్ తర్వాత.. వాటి గురించి అసలు చర్చే జరగలేదు అని మీటింగ్ సమన్వయకర్త, ఎఫ్‌డీసీ ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ పాయింట్ల సంగతి ఏంటి అనే చర్చ మొదలైంది.


తెలంగాణలో బెనిఫిట్ షోలు ఇక ఉండవు అని తొలుత మీటింగ్ నుండి లీకులు వచ్చాయి. ఆ తర్వాత ఏమైందో కానీ ఆ మాటలు తూచ్ అని ఆపేశారు. బయటికొచ్చాక దిల్ రాజును అడిగితే.. సినిమా టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు, సంక్రాంతికి సినిమాలు ముఖ్యం కాదు అని దిల్ రాజు చెప్పారు. ఇండస్ట్రీ గ్రోత్ పైనే చర్చ జరిగిందని అని చెప్పారు. తెలుగు సినిమాను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లేందుకు పరిశ్రమ, ప్రభుత్వం కలిసి పనిచేయాలని నిర్ణయించామని అన్నారు.

2లో

## 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దు - హైకోర్టు

హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

తెలంగాణలో రాజకీయంగా కలకలం రేపిన ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు స్వల్ప ఊరట లభించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని గతంలో ఇచ్చిన ఆదేశాల ఉత్తర్వులను డిసెంబర్ 31 వరకు హైకోర్టు పొడిగించింది. తనపై నమోదైన కేసు కొట్టివేయాలని కేటీఆర్ దాఖలు క్వాష్ పిటిషన్ పై విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేయగా.. అధికారులు కౌంటర్ దాఖలు చేశారు.



2లో

## ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌కు ప్రముఖుల సంతాపం



న్యూ ఢిల్లీ ,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.

### రాష్ట్ర ఏర్పాటు మన్మోహన్‌సింగ్ సహకారం మరువలేనిది - కేసీఆర్



5లో




5లో

### కొరడాతో కొట్టుకున్న తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై




2లో

### పీహెచ్‌డీ విద్యార్థిని ఆత్మహత్య కేసులో ముగ్గురి అరెస్టు




4లో

### లంచాల కేసు దృష్టి మళ్లించడానికి జగన్ ఛార్టీల నాటకాలు :చీఫ్ విప్ జీవీ



4లో

### మచిలీపట్నంలో దొంగ నోట్లు కలకలం



8లో

### రెండు పార్టులుగా VD12

KR TV క్రాంతి
శనివారం 28 డిసెంబర్ 2024

# అనవసరంగా బీఆర్ఎస్‌ను వీడాము...

## కాంగ్రెస్ లో చేరిన నేతలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కతో పాటు.. ఇతర మంత్రులు జిల్లాల్లో పర్యటించిన సమయంలో.. ఈ నేతలెవరూ కనిపించలేదు. జిల్లాలో భారీ వర్షాలు, వరదలు సంభవించినా.. ఏ ఒక్కరిని పలకరించకుండా వీళ్లంతా ఇళ్లకే పరిమితం అయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భమూ లేదు. ఐతే పార్టీలో తమకు కనీస గౌరవం దక్కడం లేదని ఆ నేతలంతా మనోవేదనకు గురవుతున్నారట. దీంతో పార్టీకి, ప్రజలకు దూరంగా ఉంటున్నారని టాక్.

ఇక అటు వీళ్లు అన్ని కార్యక్రమాలకు గైర్హాజరు అవుతున్నా.. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల ఇంచార్జిలు కూడా పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. దీంతో ఈ పరిణామాలను ఆ నేతలు మరింత అవమానంగా భావిస్తున్నారు. దీంతో వారి రాజకీయ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారిందనే చర్చ తెరమీదకు వస్తోంది.

మాజీ మంత్రి ఇంద్రకరణ్‌తో పాటు.. విఠల్ రెడ్డి, రేఖానాయక్, కోనేరు కోనప్ప, రాథోడ్ బాపూరావుతో పాటు మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి అంతా ఓ గ్రూప్‌గా ఏర్పడి తెగ ఫీల్ అవుతున్నారని టాక్. అనవసరంగా బీఆర్ఎస్‌ను వీడామని.. సన్నిహితుల దగ్గర ఆవేదన వ్యక్తం చేస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత.. ఈ నేతలంతా ఒక గ్రూప్‌గా శుభాకాంక్షలు చెప్తే.. ఆదిలాబాద్‌కు చెందిన పాత కాంగ్రెస్ నేతలంతా మరొక గ్రూప్‌గా విషెస్ చెప్పారట.

ఇలా ఆదిలాబాద్‌లో పాత, కొత్త నేతల మధ్య విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయ్. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి.. పార్టీని మరింత బలోపేతం చేయాలని.. నేతలకు అధిష్ఠానం దిశానిర్దేశం చేస్తున్నా.. పాత, కొత్త నేతల సమన్వయ లోపం నేతలను టెన్షన్ పెడుతోంది. జిల్లాలో పరిమామాలు.. త్వరలో గ్రూప్ రాజకీయాలకు తెరతీసే పరిస్థితులు కనిపిస్తున్నాయ్.

ఇంద్రకరణ్ రెడ్డితో పాటు వేణుగోపాల చారి పూర్తిగా పత్తా లేకుండా పోయినట్లు కనిపిస్తున్నారు. అప్పుడప్పుడు పరామర్శలకు తప్పిస్తే.. ఇంద్రకరణ్ పూర్తిగా హైదరాబాద్‌కే పరిమితం అయినట్లు తెలుస్తోంది. వేణుగోపాలచారి కూడా అప్పుడప్పుడు ముథోల్‌లో కనిపించినా.. కాంగ్రెస్‌లో చేరాక మాత్రం అటు వైపు కూడా చూడడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయ్.

ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్, బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ కూడా.. తమ తమ నియోజకవర్గాల్లో కనిపించడం లేదు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం, పార్లమెంట్ ఎన్నికలకు అంటీముట్టనట్టు ఉండటం చూస్తే.. ఈ మాజీల రాజకీయ భవిష్యత్ దారి తప్పిందేమో అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కూడా కాంగ్రెస్ కార్యక్రమాలకు పెద్దగా అటెండ్ కావడం లేదు. నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు, పార్టీలో ఆధిపత్య పోరు భరించలేక.. ఆయన న్యూట్రల్‌గా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

ఓవరాల్‌గా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో.. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేతల పరిస్థితి కక్కలేక మింగలేక అన్నట్లు తయారయింది. కొందరు పైకి కలివిడిగా కనిపించినా.. విడివిడిగా ఎవరి పని వాళ్లు చేసుకుంటూ వెళ్తున్నారట. మరికొందరు ఎందుకొచ్చిన తలపోటు అని.. హైదరాబాద్‌కే పరిమితం అవుతున్నారని టాక్. ఓవరాల్‌గా కారు పార్టీ వదిలిన నేతల రాజకీయ భవిష్యత్‌ను కారు చీకట్లు కమ్ముతున్నాయా అనే అనుమానాలు వినిపిస్తున్నాయ్.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి సెలవు లేదు : ప్రభుత్వ నిర్ణయంపై విమర్శలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): గత సంవత్సరాలుగా ఈ దినాన్ని సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి వేడుకలను నిర్వహించింది. అయితే, ఈసారి 2025 క్యాలెండర్‌లో ఈరోజు సాధారణ పనిదినంగా చూపించడం వివాదాస్పదంగా మారింది.

## విమర్శలు

సామాజిక కార్యకర్తలు, విద్యార్థి సంఘాలు, రాజకీయ నేతలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అమరుల త్యాగాలను ప్రభుత్వం మరిచినట్లు ఈ నిర్ణయం తెలియజేస్తుంది. ఇది ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే నిర్ణయం," అని ఓ సామాజిక ఉద్యమకర్త వ్యాఖ్యానించారు.

ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. "తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఆవిర్భావ దినోత్సవాన్ని సెలవు దినంగా పాటించకపోవడం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య. ఇది సరికాదు," అని ఓ ప్రతిపక్ష నేత అన్నారు.

## ప్రభుత్వం వైఖరి

ప్రభుత్వ వర్గాల నుండి ఇప్పటి వరకు ఈ విషయంపై స్పష్టమైన వివరణ రాలేదు. కానీ, ఇది అనుకోకుండా జరిగిన తప్పిదమా లేక ప్రభుత్వ ఉద్దేశ్యపూర్వక నిర్ణయమా అన్నది చర్చనీయాంశమైంది.

## ప్రజల అభిప్రాయం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రజలకు ప్రత్యేకమైన భావోద్వేగంతో కూడిన రోజు. జూన్ 2కు సెలవు లేకపోవడం పట్ల సోషల్ మీడియాలో కూడా ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. "స్వేచ్ఛ కోసం త్యాగం చేసిన వారి జ్ఞాపకార్థం ఈరోజును గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది," అని ఓ నెటిజన్ వ్యాఖ్యానించారు.

## మరిన్ని డిమాండ్లు

సంఘాలు, ఉద్యమకర్తలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని జూన్ 2న సెలవు ప్రకటించాలని కోరుతున్నారు. అటువంటి నిర్ణయం ప్రజల గౌరవాన్ని నిలబెట్టడమే కాకుండా, రాష్ట్ర సమగ్రతకు కూడా తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు.

## ఉపసంహారం:

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సెలవు ప్రకటించకుండా 2025 క్యాలెండర్‌ను రూపొందించడం ప్రభుత్వంపై తీవ్రమైన విమర్శలకు దారి తీసింది. ఈ నిర్ణయం ప్రజల ఆత్మగౌరవానికి తగినట్లు ఉంటుందా లేదా అనేది ప్రభుత్వం తీసుకునే చర్యలపై ఆధారపడి ఉంటుంది.

# నోరెత్తని టాలీవుడ్ ?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఇదంతా వినడానికి బాగానే ఉంది. కానీ అసలు విషయం ఏమైంది అనేదే ఇక్కడ ప్రశ్న. అవే అల్లు అర్జున్, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య వివాదంపై చర్చించారా లేదా? చర్చిస్తే ఏం నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో టికెట్ రేట్లపై చర్చించారా? చర్చిస్తే రిజల్ట్ ఏంటి? తొక్కిసలాట ఘటనపై తప్పు ఎవరిది. ప్రభుత్వం చెప్పింది కరెక్టా? లేక అల్లు అర్జున్ చెప్పింది కరెక్టా? ఇలాంటి ప్రశ్నలు ఇంకొన్ని ఉన్నాయి. మంత్రివర్గ ఉపసంఘం నివేదిక వచ్చేంతవరకు ఈ విషయంలో క్లారిటీ రాదేమో.

అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 చిత్రం ప్రీమియర్ సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన టాలీవుడ్‌కు మాయని మచ్చగా మారింది. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడంతో.. అటు ప్రభుత్వానికి, ఇటు సినీ పరిశ్రమకు మధ్య వివాదం మొదలైంది. అయితే ఇవాళ ఇండస్ట్రీలోని సమస్యలను ఆయనతో చర్చించేందుకు సినీ పెద్దలు కొందరు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ భేటీలో పలు అంశాల్ని చర్చించారు. అయితే సంధ్య థియేటర్ ఘటన అంశాన్ని కానీ బెనిఫిట్ షో, టిక్కెట్ల పెంపు పై టాలీవుడ్ ప్రముఖులు మౌనం పాటించారు.

ఈ సమావేశంలో టిక్కెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలను అనుమతించబోమని రేవంత్ రెడ్డి తెగేసి చెప్పినట్లు తెలిసింది. అయినా సరే టాలీవుడ్ ప్రముఖులు నోరు మెదప లేదు. గతంలో వైసీపీ హయాంలో జగన్ కూడా సినిమా టిక్కెట్ల ధరలను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని టాలీవుడ్ మొత్తం వ్యతిరేకించింది. తాడేపల్లికి టాలీవుడ్ క్యూ కట్టారు. తమకు నష్టం వాటిల్లుతుందని బోరుమని ఆయన వద్ద విలిపించి కొంత వరకూ మినహాయింపులు పొందగలిగారు. కానీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి దగ్గర మాత్రం నోరు మెదపకపోవడంతో కొంత మంది నిర్మాతలు, హీరోలు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలుస్తుంది.

అదే సమయంలో ప్రజాసేవా కార్యక్రమాల్లో పాటు అవగాహన పెంచేందుకు సినిమా ఇండస్ట్రీ కృషిచేయాలని రేవంత్ రెడ్డి సినీ పెద్దలను కోరినట్లు సమాచారం. డ్రగ్స్ ను అరికట్టేందుకు అందరూ కలసి నడుంబిగించాలని ఆయన కోరారు. అదే సమయంలో విద్యారంగం అభివృద్ధికి కూడా సినీ రంగం ప్రభుత్వానికి చేయూత నివ్వాలని కోరినట్లు తెలిసింది. అంతే తప్ప బెనిఫిట్ షోలు, టిక్కెట్ల ధరల పెంపు ఉండబోదని ఆయన స్పష్టం చేసింది. ఉద్దేశ్యపూర్వకంగా ఎవరినీ తాము లక్ష్యంగా చేసుకోలేదని, సంఘటన తీవ్రత దృష్ట్యా పోలీసులు చర్యలు తీసుకుంటారని సినీ పెద్దలకు రేవంత్ రెడ్డి సూచించినట్లు తెలిసింది. భేటీలో సీఎం రేవంత్ రెడ్డి తెలుగు సినిమా ఇండస్ట్రీకి కొన్ని ప్రతిపాదనలు చేయగా.. హాజరైన పెద్దలు కూడా కొన్ని సలహాలు ఇచ్చారు. అనంతరం ఈ సమావేశానికి కారణమైన తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీటింగ్ విశేషాలను వెల్లడించారు. ఇందులో ఆయన.. సీఎం రేవంత్ రెడ్డితో ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల్ని స్థూలంగా వివరించి పరిష్కారాల కోసం ప్రయత్నించామని, సంధ్య థియేటర్ విషయంపై ప్రత్యేకంగా మాట్లాడలేదన్నారు. అయితే సీఎం రేవంత్ మాత్రం సంధ్య థియేటర్ ఘటన వీడియోను మాత్రం టాలీవుడ్ పెద్దల కోసం ప్రదర్శించారు.

వాస్తవానికి సంధ్య థియేటర్ ఘటన తర్వాతే రేవంత్ వర్సెస్ టాలీవుడ్ గా పరిస్దితి మారింది. అల్లు అర్జున్ ను ఈ కేసులో అరెస్టు దాకా వెళ్లడం, ఆ తర్వాత అసెంబ్లీలో ప్రస్తావన, తిరిగి అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ కేసులో నుంచి అల్లు అర్జున్ ఇంకా బయటపడలేదు. ఈ నేపథ్యంలో సంధ్య థియేటర్ ఘటన ప్రమాదవశాత్తూ జరిగిందనే విషయం ఈ భేటీకి హాజరైన ఆయన తండ్రి అల్లు అరవింద్ చెప్తారని అంతా భావించారు. కానీ ఆయన కూడా మౌనంగానే ఉండిపోయారు. ఆ ఘటన గురించి మాట్లాడితే చర్చల వాతావరణం దెబ్బతింటుందని టాలీవుడ్ పెద్దలు భావించినట్లు అర్థమవుతోంది.

# ఎన్నికలు ఎలా పెడతావో చూస్తా - కవిత

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): బీసీలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరాలని ఆమె డిమాండ్ చేశారు. ఏ ఒక్క హామీని నిర్లక్ష్యం చేసిన బీసీల తరుపున బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని రేవంత్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలన్నారు. బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ముందడుగు వేయాలని అన్నారు. అలా కాకుండా బీసీ రిజర్వేషన్లను ఆలస్యం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని చూస్తే తాము ఊరుకోమని హెచ్చరించారు.

బీసీలకు రిజర్వేషన్లు పెంచకుంటే స్థానిక ఎన్నికలు జరగనివ్వమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రేవంత్ సర్కార్ ను హెచ్చరించారు. ఈ రోజు బీసీ సంఘాలతో ఆమె సమావేశం అయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో పేర్కొందన్నారు. బీసీల జనాభా ఎంతో తెలియంది హామీ ఎలా ఇచ్చారు? అని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారన్నారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదన్నారు. ఆ 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా? అన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు.

42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. మండల కేంద్రాల్లో, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తామన్నారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చాకా, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలన్నారు. అంత వరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తామన్నారు.

జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఏటా రూ. 20 వేల కోట్లు బీసీలకు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిచడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయన్నారు. ప్రధాన డిమాండ్ గా ఉన్న బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా ఎన్నికలు జరపడానికి వీలు లేదన్నారు కవిత.

# పీహెచ్‌డీ విద్యార్థిని ఆత్మహత్య కేసులో ముగ్గురి అరెస్టు



హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): నాచారం సరస్వతినగర్‌లో పులివర్తి దీప్తి (29) తన తల్లితో కలిసి నివసిస్తున్నది. ఎమ్మెస్సీ చదివిన దీప్తి హబ్సీగూడలోని ఐఐసీటీలో ఉద్యోగం చేస్తున్నది. ఆమె తండ్రి సంగీతరావు ఐఐసీటీలో పనిచేసి రిటైరయ్యాడు. రెండేండ్లుగా ఆయన తన కుటుంబానికి దూరంగా ఉంటున్నాడు. వీరి ఇంటికి సమీపంలో ఉండే డీజీపీ కార్యాలయంలో పనిచేసే కానిస్టేబుల్ అనిల్ నివసిస్తున్నాడు. అతనికి సంగీతరావుకు పరిచయం ఉంది. ఆ పరిచయంతోనే అనిల్ భార్య అనితకు ఉద్యోగం ఇప్పిస్తానని సంగీతరావు రెండేళ్ల క్రితం రూ.15 లక్షలు తీసుకున్నాడు. పలుమార్లు అడుగడంతో రూ.7 లక్షలు ఇచ్చాడని, ఇంకా ఇవ్వాల్సిన రూ.8 లక్షలను ఇవ్వడంలేదనీ నాచారం పోలీస్‌స్టేషన్‌లో అనిల్ ఫిర్యాదు చేశాడు.ఈ విషయమై పోలీసులు సంగీతరావు భార్యను, ఆయన కూతురు దీప్తిని విచారణ కోసం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి దీప్తి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. తన తండ్రి తీసుకున్న డబ్బు విషయమై తనను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అడగడంతోనే మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చనిపోయే ముందు ఒక సెల్ఫీ వీడియోను చిత్రీకరించింది. తన మరణానికి అనిల్, ఆయన భార్య అనిత, ఆమె తండ్రి సోమయ్యనే కారణమని అందులో పేర్కొన్నది.

# 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దు - హైకోర్టు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): పిటిషన్ విచారించిన హైకోర్టు తదుపరి విచారణ 31కి వాయిదా వేసింది. దాంతో బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ను అప్పటివరకూ అరెస్ట్ చేయకుండా హైకోర్టు ఊరట కల్పించింది.

ఈకేసులో ఫిర్యాదుదారుడు దానకిశోర్ స్టేట్మెంట్‌ను ఏసీబీ రికార్డ్ చేసింది. దాంతో దానకిశోర్ స్టేట్మెంట్, ఏసీబీ కౌంటర్ నేడు హైకోర్టులో కీలకంగా మారుతుందని ప్రభుత్వం భావించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఏసీబీ కోరినా హైకోర్టు తదుపరి ఉత్తర్వుల వరకు అరెస్ట్ చేయకూడదని చెప్పింది.

## బీఆర్ఎస్ హయాంలో కారు రేసింగ్‌కు ఒప్పందం..

తెలంగాణ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయికి వెళ్లడానికి హైదరాబాద్‌లో ఈ కార్ రేసింగ్ నిర్వహించాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దాంతో గత బీఆర్ఎస్ హయాంలో కార్ రేసింగ్ నిర్వహించగా మంచి స్పందన వచ్చింది. మిగతా నగరాలు పోటీ పడుతున్నా హైదరాబాద్ కు ఛాన్స్ తీసుకుని ఘనంగా నిర్వహించారు. నెల్సన్ సంస్థ అయితే రూ.700 కోట్లు ప్రయోజనం పొందారని చెప్పింది. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. కానీ ఆ సమయంలో నష్టం వచ్చిందని గ్రీన్ కో సంస్థ స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకోగా, ఈ కార్ రేస్ రద్దవుతుందని భావించి గత ప్రభుత్వం రూ.55 కోట్లు నిర్వహణ సంస్థకు చెల్లించింది. ఒకవేళ ఒప్పందం రద్దు అయితే భారీగా జరిమానా చెల్లించాల్సి వస్తుంది. ఒకవేళ బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చింటే ఈజీగా స్పాన్సర్‌ను తెచ్చేవారు. కానీ అన్ని రోజులు ఒకలా ఉండవు. ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.

## గవర్నర్ అనమతితో పెరిగిన దూకుడు

2018 కంటే ముందు ఎవరి మీద అయినా అవినీతి ఆరోపణలు వస్తే చాలు వెంటనే ఏసీబీ, సీబీఐ రంగంలోకి దిగి విచారణ జరిపేవి. కానీ 2018లో ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్‌కు సవరణ తీసుకురావడంతో ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తికి సంబంధించిన హెచ్‌వోడీ అనుమతిని ఏబీసీ తీసుకోవాలి. అయితే నేరుగా డబ్బులు తీసుకుంటూ దొరికిపోతే మాత్రం ఎవరి అనుమతి అవసరం లేదు. ఈ–కార్ రేసింగ్ హైదరాబాద్ విషయంలో డబ్బులు చేతులు మారలేదు. ఆరోపణలు రావడంతో విచారణకు సంబంధించి గవర్నర్ అనుమతి కోరారు. నెల తరువాత గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ అనుమతి ఇవ్వడంతో మాజీ మంత్రి కేటీఆర్‌తో పాటు ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, HMDA చీఫ్ ఇంజినీర్ పై కేసు నమోదు చేశారు.

క్యాబినెట్ అనుమతి లేకుండా, ఆర్బీఐ పర్మిషన్ తీసుకోకుండా రూ.55 కోట్లు ఓ సంస్థకు చెల్లించారని ఆరోపణలు ఉన్నాయి. అయితే హెచ్ఎండీఏ ఛైర్మన్‌గా అప్పటి సీఎం కేసీఆర్, వైస్ ఛైర్మన్‌గా ఎంఏయూడీ మంత్రి కేటీఆర్, మెంబర్ కన్వీనర్‌గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్ ఉన్నారు. కేబినెట్ పర్మిషన్ లేకుండానే వైస్ ఛైర్మన్‌గా నిర్ణయం తీసుకొనే అధికారం తనకు ఉందని కేటీఆర్ చెబుతున్నారు. అందుక సంబంధించి తన దగ్గర ఉన్న ఆధారాలను కేటీఆర్ ఏసీబీకి ఇవ్వాల్సి ఉంటుంది. అన్ని కరెక్టుగా ఉన్నాయని తేలితే కేసు కొట్టి వేయాల్సి ఉంటుంది.

# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

## వర్చువల్‌గా విచారణకు హాజరైన అల్లు అర్జున్

అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరపున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు.

## తొక్కిసలాటపై వచ్చే నెల 10కి విచారణ వాయిదా

పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

తెలంగాణ ప్రభుత్వం సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనను సీరియస్ గా తీసుకుంది. చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి మొత్తం 18 మందిని నిందితులుగా చేర్చారు. థియేటర్ సంబంధిత వ్యక్తులు ఏ1 నుంచి ఏ10 వరకు ఉండగా, ఏ11గా హీరో అల్లు అర్జున్, చివరగా పుష్ప 2 నిర్మాతల్ని నిందితులుగా చేర్చారు పోలీసులు. ఈ నెల 13న అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రెండు వారాల రిమాండ్ విధించారు. అదే రోజు హైకోర్టును ఆశ్రయించగా అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో చంచల్ గూడ జైలు నుంచి బన్నీ విడుదలయ్యారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తొక్కిసలాట ఘటనలో చనిపోయిన రేవతి కుటుంబానికి రూ.2 కోట్ల ఆర్థిక సాయం అందించింది పుష్ప 2 మూవీ యూనిట్. మొదట మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ.25 లక్షల చెక్కును ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అందించారు. అనంతరం అల్లు అర్జున్ రూ.1 కోటి రూపాయలు, పుష్ప 2 నిర్మాత, దర్శకుడు రూ.50 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేశారు. ఈ చెక్కులను ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజుకు పుష్ప 2 యూనిట్ అందించింది.

విలేకరులు కావలెను..

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?
మన క్రాంతి తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,
యాడ్ ఎగ్జిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.
కాల్ : 9281041008 వెబ్: https://epaper.krtvnews.com
ఈమెయిల్: krtv.md@gmail.com

## అల్లు అర్జున్ A11 అయినప్పుడు.. రేవంత్ రెడ్డి కూడా A11 అవ్వాలి కదా : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీలు తీస్తుండగా షాక్ కొట్టి ఇద్దరు యువకులు మరణించిన ఘటనపై బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్పందించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట, మెదక్ ప్రమాదం.. ఈ రెండు సంఘటనల్లోనూ వేర్వేరు న్యాయాలు ఉండరాదని అన్నారు. సంధ్య థియేటర్ ఘటనలో ఏ11 అయినప్పుడు.. రేవంత్ రెడ్డి కూడా ఏ 11 కావాలి కదా అని రాష్ట్ర డీజీపీ జితేందర్‌ను ప్రశ్నించారు.

ఈ రెండు ఘటనల్లో ఇద్దరు ప్రముఖులే అని.. ఒకరు సినీ స్టార్ అల్లు అర్జున్, మరొకరు సీఎం రేవంత్ రెడ్డి అని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సంధ్య థియేటర్, మెదక్‌లో ఒక రోడ్డు.. రెండు కూడా ప్రజల కోసం ఉద్దేశించినవే అని పేర్కొన్నారు. సంధ్య థియేటర్‌లో అల్లు అర్జున్‌తో పుష్ప 2 సినిమా చూడాలని దివంగత రేవతి తన కొడుకుతో బెనిఫిట్ షో కు వచ్చింది. బెనిఫిట్ షోకు పర్మిషన్ సీఎం /కోమటి రెడ్డి ఇచ్చారని చెప్పారు. మరోచోట సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నాడని బహిరంగ ప్రదేశంలో ఇద్దరు యువకులు ఫ్లెక్సీ కడుతున్నారని.. వారికి పర్మిషన్ లేదని అన్నారు. విద్యుత్ షాక్ వల్ల ప్రమాదవశాత్తూ చనిపోయారని చెప్పారు.

ఈ రెండు సంఘటనల్లో కథానాయకులకు వ్యక్తులను చంపాలన్న ఉద్దేశం ఉండి ఉండదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

సెక్షన్ 105 బి ఎన్ ఎస్ అంటే నేరపూరిత నరహత్య హత్యకు సమానం కాదు.. అంటే జాగ్రత్తలు తీసుకోనందు వల్ల జరిగిన మరణం.. ఉద్దేశపూర్వకంగా చేసిన హత్య కాదు అని పేర్కొన్నారు. వికారియస్ లయబిలిటీ ప్రిన్సిపల్ కింద అల్లు అర్జున్ ను ఈ కేసులో A11 గా పెట్టినట్టు తెలుస్తోంది. అయితే ఇది ముమ్మాటికీ స్థానిక పోలీసు వైఫల్యమే అని పేర్కొన్నారు. కానీ పోలీసులు తమకు తామే నిందితులుగా ఎఫ్ఐఆర్ లో పేర్లు చేర్చుకుంటారా? అని ప్రశ్నించారు. ఇదే సూత్రం ప్రకారం మెదక్ ఘటనలో కూడా స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు, చివరికి సీఎం రేవంత్ రెడ్డి కూడా నిందితులవుతారని పేర్కొన్నారు. వాళ్ల పాత్ర ఎంతనేది తర్వాత ఇన్వెస్టిగేషన్ లో తేలుతుందని చెప్పారు.



# తెలంగాణ

## తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తే చట్టరీత్యా చర్యలు

### నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్



హైదరాబాద్ , 27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ ఈ-చలాన్లపై ఎలాంటి డిస్కౌంట్లు లేవని నగర అదనపు సీపీ(ట్రాఫిక్) విశ్వప్రసాద్ స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ ఈ-చలాన్లపై డిస్కౌంట్ ఇస్తున్నట్లు సోషల్ మీడియాతో పాటు పలు ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌లలో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని అదనపు సీపీ వివరించారు.

పెండింగ్‌లో ఉన్న ఈ-చలాన్లపై తెలంగాణ పోలీసు శాఖ ఎలాంటి డిస్కౌంట్లు ప్రకటించలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌లలో వచ్చే సమాచారం సరైనదో కాదో నిర్ధారణ చేసుకోకుండా దానిని వాట్సాప్ గ్రూపుల్లో, ఇతర సోషల్ మీడియా మాధ్యమాల్లో సర్క్యులేట్ చేయడం నేరమని, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైన సమాచారాన్ని తెలుసుకోవాలన్నా లేక నిజ నిర్ధారణ చేసుకోవాలన్నా పోలీసు శాఖ అధికారిక వెబ్‌సైట్ https://echallan.tspolice.gov.in/publicviewను చూడాలని లేదా 040-27852772, 27852721 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### - ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్



ఏకే ఫౌండేషన్ చైర్మన్ ఖదీర్ నివాళులర్పిస్తున్న దృశ్యం

పటాన్ చెరు,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ తెలిపారు.రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ గాజుల బాబు చౌరస్తా మెయిన్ షాపింగ్ సెంటర్ దగ్గరున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సెక్రెటరీ షేక్ అబ్దుల్ గని, శివ కుమార్, శ్రీకాంత్, అబ్దుల్ సమీ, సయ్యద్ ఇర్ఫాన్, కరీముద్దీన్,ఎండి అజీమ్,అబ్దుల్లా, జాఫర్, సూఫియాన్,మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ అమలుపై,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , అదిలాబాద్ ఎంపీ జి నాగేష్ తో చర్చించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ.



వికారాబాద్ ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం,రాందేవ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డిలతో కలిసి పాల్గొన్న, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ జిల్లా దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు.ఎస్సి వర్గీకరణకు మద్దతుగా సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోకపోవడం అన్యాయం.ఏక సభ్య కమీషన్ పేరిట జాప్యం చేయడం సరియైన పద్ధతి కాదు.. భారతీయ జనతా పార్టీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ఇచ్చింది.తెలంగాణ రాష్ట్రంలో తొందరగా వర్గీకరణ అమలు చేసి ఎస్సీ ఉప కులాలకు లబ్ధి చేకూరేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయం తీసుకోవాలన్నారు.

## మన్మోహాన్ సింగ్ కి ఘన నివాళులు అర్పించిన మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్.



చెన్నరావుపెట,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు..మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఏఐసీసీ సభ్యులు నర్సంపేట శాసన సభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం దివంగత మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారికి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూగురువారం రోజు రాత్రి గౌరవ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రపంచం మెచ్చిన ఆర్థికవేత్త దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు మరణించటం చాలా బాధాకరమని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన మరణం దేశానికి తీరని లోటు అని ఆయన దేశానికి చేసిన సంస్కరణలు దేశ అభి వృద్ధికి తోడ్పడ్డాయని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధుసుధన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దేన రమేష్ తప్పేట రమేష్ మార్కెట్ డైరెక్టర్ కుమారస్వామి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ కుండే కుమారస్వామి చేవ్వ వెంకన్న హంస భద్రయ్య సమ్మిలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## జడల రమేష్ కుటుంబానికి కమలాపూర్ పద్మశాలి సంఘం ఆర్థిక సాయం..

### -అండగా నిలిచిన పద్మశాలి సంఘం...



కమలాపూర్,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పద్మశాలి నిరుపేద కుటుంబానికి చెందిన జడల రమేష్ (49) తీవ్ర అనారోగ్యానికి గురై ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబానికి కమలాపూర్ పద్మశాలి సంఘం అండగా నిలిచి ఆర్థిక సాయంతో ఆదుకుంది... 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం రోజున కుటుంబ సభ్యులకు అందజేసి చేయూతనిచ్చింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి కమలాపూర్ సంఘం సభ్యులు పోరండ్ల రమేష్, మెండు రమేష్, వావిలాల మురళి,చేనుమల్ల శ్రీకాంత్, నరసింహస్వామి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు...

## దేశం మహెూన్నత ఆర్థిక వేత్తను కోల్పోయింది

### మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మృతిపై మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సంతాపం



హుస్నాబాద్ ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ప్రముఖ ఆర్థికవేత్త, భారతదేశ రాజకీయ, దౌత్య రంగాలలో విశేషముగా కృషి చేసిన మహెూన్నతమైన వ్యక్తి, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం, దేశానికి తీరని లోటని, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఒక ప్రకటనలో శుక్రవారం ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా భారతదేశ సాంఘిక-ఆర్థిక రంగాలకు ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు.ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, అటవీ నిర్వాసితులకు, గిరిజనులకు అటవీ భూమిపై హక్కు కల్పించే చట్టం మొదటి యూపీఏ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రదానిగా ఉన్నప్పుడు అమలులోకి రావడం విశేషమన్నారు. డాక్టర్ సింగ్ భారతదేశం యొక్క అత్యంత గౌరవనీయమైన దౌత్యవేత్తలలో ఒకరిగా కూడా గుర్తింపు పొందారన్నారు. ఆయన ప్రశాంతమైన మనస్తత్వం, మేధోపరమైన కఠినత్వంతో అంతర్జాతీయ వేదికపై సమర్థవంతమైన సంధానకర్తగా నిలబెట్టాయన్నారు. 2004 నుండి 2014 వరకు భారతదేశం యొక్క 14వ ప్రధానమంత్రిగా తన పదవీకాలం మొత్తం, డాక్టర్ సింగ్ విభిన్నమైన సంకీర్ణ ప్రభుత్వాన్ని, వివాదాలకు దూరంగా నిర్వహించారన్నారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని, ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘనంగా నివాళులు

వికారాబాద్ ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కి పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద నివాళులర్పించడం జరిగింది.అదేవిధంగా భారతదేశానికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ ఎర్రవల్లి జాఫర్ మల్లేశం రాఘవ నాయక్ తుకారం శివయ్య వెంకటరెడ్డి బస్వరాజ్ ప్రవీణ్ గంగులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## 66 డివిజన్ లో హసన్పర్తి గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నందు జిల్లాస్థాయి జూనియర్ సబ్ జూనియర్ పోటీల్లో ప్రతిభ సాధించారు



హసన్ పర్తి,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ఈనెల 18-12-2024 న జె. న్. స్. బాక్సింగ్ హాల్లో జిల్లాస్థాయి జూనియర్ సీనియర్ పోటీలో అత్యంత ప్రతిభను సాధించారు శీలం సుస్మిత. నక్షత్ర. రామ్ చరణ్.వరుణ్. ఆదిత్య గౌడ్. అభిషేక్.లు వివిధ విభాగాలలో 31-12-2024 నుండి2-01-2025 వరకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో పాల్గొంటున్నారని.డి. వై. స్. ఓ. గూగుల్లో అశోక్ కుమార్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హెచ్ ఎస్ హసన్ పర్తి క్రీడా మైదానంలో కోచింగ్ క్యాంప్ నిర్వహకులు శీలం. పార్థసారథి (పి. ఓ) గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్.గారు మాట్లాడుతూ ఆట వల్ల శారీరక దృఢత్వంతో పాటు ఉద్యోగ అవకాశాలు కలగడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయి తెలియజేశారు సామాజిక కార్యకర్త శీలం.యాదగిరి గారు మాట్లాడుతూ కోచ్ శీలం. నరేందర్ గారికి క్రీడాకారులను అభినందించారు ఇట్టి కార్యక్రమంలో అక్షర తిరుపతి. (ఎస్.ఎం.సి చైర్మన్ జడ్పీ.హెచ్.స్. (బి ) హసన్ పర్తి. కే కుమారస్వామి. ఎస్టి నాగరాజు.పి. రమేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# లంచాల కేసు దృష్టి మళ్లించడానికే జగన్ ఛార్జీల నాటకాలు: చీఫ్ విప్ జీవీ



సౌర విద్యుత్ ఒప్పందాల లంచాల కేసులో అమెరికాలో అడ్డంగా ఇరుక్కున్నది కాక వైకాపా అధ్యక్షుడు జగన్ పోరుబాట పేరిట దృష్టి మళ్లించేందుకు తిప్పలు పడుతున్నారని మండిపడ్డారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, దిగిపోతూ కూడా భారం వేసి, ఆ భారంపై ఇప్పుడు దొంగ దీక్షలకు దిగడమే అందుకు నిదర్శమని ఆయన దుయ్యబట్టారు. క్విడ్ ప్రో కోను విద్యుత్ రంగానికి కూడా విస్తరించి అడ్డగోలుగా దోచుకున్న జగన్ రాష్ట్రానికే తీరని అన్యాయం చేశారని వాపోయారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఛార్జీలపై పోరుబాట అన్న వైకాపా నిర్ణ యంపై గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జగన్ తీరును తూర్పార బట్టారు జీవీ. ఒక్కసారి అధికారం ఇచ్చిన పాపానికి ఒక్కొక్క కుటుంబంపై సగటున రూ. 4వేల కోట్లు భారం వేసింది, అయిదేళ్లలో మొత్తం రూ.20వేల కోట్లు భారం వేసింది మరిచిపోయారా అని నిలదీశారు.ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్‌కు మంగళం పాడింది, విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాల్ని 1.14 లక్షల కోట్లకు చేర్చి అప్పుల్లో ముంచి దివాళ తీయిం


# మచిలీపట్నంలో దొంగ నోట్లు కలకలం



కృష్ణాజిల్లా–:(క్రాంతి న్యూస్)

మచిలీపట్నం వైన్ షాప్ లో మద్యం కొని దొంగ నోట్లు ఇచ్చారని చిలకలపూడి పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన వైన్స్ యాజమాన్యం. 500 రూపాయల దొంగ నోట్ల మొత్తం విలువ 12 వేలు.... దొంగ నోట్ల కేసులో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారని సమాచారం..... వీరికి రాజకీయ పార్టీలకు చెందిన ద్వితీయశ్రేణి సభ్యులు పోలీసులపై ఒత్తిడి చేస్తున్నారా?......... నోట్ల మార్పిడి భారతదేశ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేస్తోంది......దొంగ నోట్లో మార్పిడి వారిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని వ్యాపారస్తులు డిమాండ్. ముత్తుకూరు ఏడుకొండలు క్రాంతి న్యూస్.

# సభాస్థలి ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



పల్నాడు జిల్లా–: (క్రాంతి న్యూస్)

నర్సాపేట మండలం లో ఈనెల 31 వ తారీఖున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు పర్యటించనున్నారు. పెన్షన్ల పంపిణీలో భాగంగా చంద్రబాబు నాయుడు గారు ఎలమందల గ్రామానికి రానున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గారు ఆ గ్రామంలో ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. సభాస్థలి, ఎలిఫ్యాడ్లను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై విద్యుత్తు సమరం....

ఏలూరు జిల్లా–: (క్రాంతి న్యూస్)

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకూ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో ముందుగా భారత ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం రాష్ట్ర కార్యదర్శి,జెట్టి గురునాథరావు,పట్టణ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్తంగా కరెంటు ఆఫీస్ వద్దకు పాదయాత్రగా చేరుకొని కూటమి ప్రభుత్వం పెంచిన సుమారు 15 వేల 485 వేల కోట్ల రూపాయలు ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై కరెంట్ బిల్లు పెంచడం కారణంగా విద్యుత్తు చార్జీలు తగ్గించాలని నిరసన, తెలియజేస్తూ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏడీఈ వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి,పట్టణ మండల కమిటీ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు,ఎంపీపీ కొదమ జ్యోతి,జడ్పిటిసి పోల్నాటి బాబ్జి వైసిపి నాయకులు బి.వి.ఆర్ చౌదరి మేడవరపు విద్యాసాగర్,బత్తిన చిన్న,ముప్పిడి శ్రీను, మున్సిపల్ కౌన్సిలర్లు మీడియా కోఆర్డినేటర్ చెప్పాడు ఎంకన్న,కోఆప్షన్ సభ్యులు మండల ఎంపీటీసీలు సర్పంచులు కో ఆప్షన్ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు పాల్గొన్నారు. ముత్తుకూరు ఏడుకొండలు క్రాంతి న్యూస్.

# ఎందరో అనాధలకు తల్లి అయిన నిర్మలమ్మ

ప్రకాశం జిల్లా:(క్రాంతి న్యూస్)

ముండ్లమూరు మండలం, బొప్పూడివారిపాలెం గ్రామానికి చెందినటువంటి నిర్మలమ్మ గారు 1984లో జన్మించారు. వివాహమైన రెండు సంవత్సరాలకి తన భర్త చనిపోవడం జరిగినది. అప్పటికే ఆమెకి ఒక మగ బిడ్డ కలిగి ఉన్నారు. తరువాత వాళ్ళ తమ్ముడు చనిపోవడం వల్ల నాన్నగారు చనిపోవడం జరిగినది. ఇలా అనేక సమస్యలను ఎదుర్కొన్న నిర్మలమ్మ గారు తన తల్లిని దగ్గర పెట్టుకొని బిడ్డను చదివించుకుంటూ అనేకమంది అనాథ పిల్లలకు తల్లిగా ఉంటూ అనేక సేవలను అందిస్తున్నారు. తనకున్నటువంటి ఆస్తి మొత్తాన్ని కూడా అనాధ పిల్లల కొరకే వెచ్చించటం జరిగినది. సుమారు 150 మంది ప్రస్తుతం అనాధలను అమ్మ చీర తీసి వాళ్ళ యొక్క బాబుల్ని చూసుకోవటం అంతేకాకుండా వారికి ఏమైనా అనారోగ్య సమస్యలు వచ్చిన అనారోగ్య సమస్యలను కూడా ఆమెకు ఉన్నటువంటి అవగాహనతో ఫస్ట్ ఎయిడ్ చేయటం విధంగా అనాధలకు అమ్మగా ప్రకాశం జిల్లాలో అనేక సేవల్ని అందిస్తున్నారు. నిర్మలమ్మ లాంటివాళ్ళు జిల్లాకు ఒక్కరు ఉన్న ఆ జిల్లాలో అనాధలు అనే పదము వినిపించదేమో ముటుకూరు ఏడుకొండలు క్రాంతి న్యూస్ ప్రకాశం జిల్లా.





# ఆంధ్ర

# లా కాలేజీలో ర్యాగింగ్ భూతం.

- పదిమందికి ఆదర్శంగా ఉండాల్సిన విద్యార్థి సంఘం నాయకుడే నీచ ప్రవర్తన
- న్యాయ దేవత వారసులుగా ఇప్పటి నుండే క్రమశిక్షణ,సమాజం పట్ల బాధ్యత,న్యాయం పక్షం నిలిచే మంచి
- పౌరులుగా వుండాలిసింది పోయి క్రూరంగా పోకిరీలు,వీధి రౌడీలు లాగా వుంటే రేపు వీరు లాయర్లు జడ్జీలు ఐతే పరిస్థితి ఏంటి

విద్యార్థి సంఘం నాయకుడికి రాజకీయ అండ,నాయకులు తోడు తో అసలు నిజాలు కప్పిపుచ్చేలా ప్రయత్నాలు

- తాట తీయాల్సిన పోలీసులు విద్యార్థి భవిష్యత్తు అంటూ రాచ మర్యాదలు చేస్తే ఎలా?



నెల్లూరు జిల్లా : (క్రాంతి న్యూస్)

శుక్రవారం నెల్లూరు లా కాలేజీలు ర్యాగింగ్ భూతం పడగలు విప్పింది,అమానుష ఘటన చోటుచేసుకుంది,నూతన లా విద్యార్థిని లైబ్రరీలో ఉండగా ఒక విద్యార్థి సంఘం నాయకుడు వేధింపులకు గురి చేశాడు,ఫోన్ నెంబర్ కావలి అంటూ ఇబ్బంది పెట్టడం అమ్మాయి మాట్లాడక పోయేసరికి బలవంతంగా ఫోన్ లాక్కొవడం,తప్పించుకుని వెళుతున్న విద్యార్థినికి అడ్డగా చేతులు పెట్టడం అన్ పార్లమెంట్ పదాలు వాడడం తో భయాందోళనకు గురైన విద్యార్థిని తన కుటుంబ సభ్యులకు జరిగిన ఘటనపై సమాచారం తెలియచేయడం తో కుటుంబ సభ్యులు హుటాహుటిన కాలేజీకి చేరుకుని విద్యార్థిని పై జరిగిన ర్యాగింగ్ ఘటనపై రాతపూర్వకంగా లా కాలేజీ ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేశారు,అనంతరం కుటుంబసభ్యులు వెళ్లిపోగా ఈ విషయం తెలుసుకున్న ర్యాగింగ్ చేసిన విద్యార్థి సంఘం నాయకుడు తిరిగి విద్యార్థిని వద్దకు వచ్చి పరుష పదజాలంతో ప్రిన్సిపాల్ కి కంప్లైంట్ చేస్తే ఏమీ అవుతుందంటూ చెప్పలేని పదాలు వాడుతో దూషణలకు దిగడంతో పాటు అసభ్యకర రీతిలో ప్రవర్తించాడు అని సమాచారం.

# ఇందులో ఒక్క బీసీ,ఎస్సీ,ఎస్టీ హీరోలను, నిర్మాతలను చూపించండి?

**BC,SC, ST -యువత తెలుసుకో-(క్రాంతి న్యూస్)**

**రాజకీయాల్లో వారే,సినీ పరిశ్రమలో వారే...**

**ఓట్లు మనవి సీట్లు వాళ్ళవి....టిక్కెట్లు కొనేది మనం,హీరోలు అయ్యేది వాళ్ళు?**

**అంటే బీసీ,ఎస్సీ,ఎస్టీలకు పాలించడం రాదా..??నటించడం రాదా..???**

(వందల ఎకరాల ప్రభుత్వ భూమి లో ఒకటి,రెండు కులాలు సినీ స్టూడియోలనీ నిర్మించుకొని తమ చేతి లో పెట్టుకొని వ్యాపారం చేస్తున్నాయి). ప్రేక్షకులం మేము..! హీరో లు మీరా..? ఇక పై చెల్లదు..! ఇక పై చెల్లకూడదు...! 80 ఏళ్ల తెలుగు సినీ పరిశ్రమ మొత్తం అగ్రకులాలగా పేరొందిన కమ్మ,కాపు,రెడ్డీ, రాజు,వెలమ కులాల ఆధిపత్యం లో సాగుతూనే వుంది..ఇందులో..80% వున్న బిసి,ఎస్సీ,ఎస్టీ లకు ఎటువంటి స్థానం లేదు. వీళు ్ళ కేవలం టికెట్లు కొనే ప్రేక్షకులు మాత్రమే.. వారు కష్టించి పని చేసిన కూలీ నాలీ పైసలతో..సినిమాలు చూస్తే వేల కోట్ల కు ఈ హీరోలు,నిర్మాతలు పడగలెత్తారు.. మళ్లీ ఆ పైసలతో ఆ గ్లామర్ తో రాజకీయాలను శాసిస్తున్నారు..ఇది ఈ అగ్ర వర్ణ సినిమా ఆధిపత్యం.... తెలంగాణ ను పేరుతో సినీ అవకాశాలు అని అంటూ..తెలంగాణ రెడ్డీ,వెలమలు ఈ పరిశ్రమ ను కబళిస్తున్నారు. ఇది ఇంకా పెను ప్రమాదకర పరిణామం..గమనించండి.లిముట్టుకురు ఏడుకొండలు క్రాంతి న్యూస్

# త్వరలో చిలకలూరిపేటలో ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు...



పల్నాడు జిల్లా: చిలకలూరిపేట (క్రాంతి న్యూస్). చిలకలూరిపేటలో ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తామని MLA ప్రత్తిపాటి పుల్లారావు గారు తెలిపారు. హైదరాబాద్ ,విజయవాడ నగరాల మాదిరిగా పట్టణ ప్రజల కోసం ఫుడ్ స్ట్రీట్ సిద్ధం చేస్తామన్నారు. అందుకు అవసరమైన స్థలాన్ని ఎంపిక చేయాలని మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఏర్పాటు చేసిన స్టాల్స్లో రుచికరమైన, నాణ్యమైన వంటలను అందించాలని సూచించారు

# YSRCPఆధ్వర్యంలో పోరుబాట ర్యాలీ



పల్నాడు జిల్లా: చిలకలూరిపేట (క్రాంతి న్యూస్)

చిలకలూరిపేట పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం వైఎస్ఆర్సిపి ఆందోళన చేపట్టింది. అందులో మాజీ మంత్రి విడుదల రజిని పాల్గొని నిరసన తెలిపారు. ఈ మేరకు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను బోగస్ అన్నారు. ఆ హామీలన్నీ నెరవేర్చుకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేత



బాపట్ల ,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారి ఆదేశానుసారం బాపట్ల పట్టణ అధ్యక్షులు గొల్లపల శ్రీనివాసరావు గారు,బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు గారు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు గారి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేయడం జరిగినది.

## చెక్కులు పొందిన వారి వివరాలు :-

1. బాపట్ల పట్టణం చెందిన రావిపాటి కౌసల్య గారికి రూ.75,833/- లు
2. బాపట్ల పట్టణ 20వ వార్డు చెందిన నల్లమల్లి లక్ష్మీపార్వతి గారికి రూ.65000/- లు
3. బాపట్ల పట్టణం 9వ వార్డు కి ?కూచిపూడి ఇస్సాకు గారికి రూ.35000/- లు
4. బాపట్ల మండలం పిన్నిబోయినవారిపాలెం గ్రామానికి చెందిన మద్దిబోయిన కోటేశ్వరమ్మ గారికి రూ.1,99,758/- లు
5. బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామానికి చెందిన కుర్రా శ్రీ లక్ష్మీ గారికి రూ.1,72,891/- లు
6. బాపట్ల మండలం అప్పికట్ల గ్రామానికి చెందిన ఏ జయలక్ష్మి గారికి రూ.1,62,000/-లు
7. బాపట్ల మండలం మర్రిపూడి గ్రామానికి చెందిన దమ్ము కనకరత్నం గారికి రూ.1,29,650/-లు
8. బాపట్ల మండలం ఆసోదివారిపాలెం కి చెందిన ఆసోది శ్రీనివాసరెడ్డి గారికి రూ.95,159 లు
9. బాపట్ల మండలం పిన్నిపోయినవారిపాలెం గ్రామా

# YSRCP ఆధ్వర్యంలో పోరుబాట ర్యాలీ.

పల్నాడు జిల్లా:... నరసరావుపేట(క్రాంతి న్యూస్).

నరసరావుపేట కరెంట్ చార్జీలు పెంపు పై వైయస్సార్ సిపి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి కార్యాలయం నుంచి కరెంట్ ఆఫీస్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం కరెంట్ ఏఈ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



KR TV మన క్రాంతి

శనివారం 28 డిసెంబర్ 2024

# ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ కు ప్రముఖుల సంతాపం



హైదరాబాద్,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ క్రమంలో దేశ ప్రధాని మోదీతోపాటు పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు.

## భారత్ గొప్ప వ్యక్తిని కోల్పోయింది:

## ప్రధాని నరేంద్ర మోడీ

మోడీ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారత్ అత్యంత విశిష్ట నాయకులలో ఒకరైన మన్మోహన్ సింగ్ మరణానికి సంతాపం వ్యక్తం చేస్తోంది. సాధారణ నేపథ్యం నుంచి ఎదిగి ప్రఖ్యాత ఆర్థికవేత్తగా పేరు తెచ్చుకున్నారు. పార్లమెంటులో ఆయన జోక్యం కూడా చాలా ఆచరణాత్మకంగా ఉంది. ప్రధానిగా ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు విస్తృతంగా కృషి చేశారు. ఈ సమయంలో నా ఆలోచనలన్నీ ఆయన కుటుంబం చుట్టే ఉన్నాయి' అని పేర్కొన్నారు.

## దేశ పాలనలో మన్మోహన్ కీలక పాత్ర: హెూం మంత్రి అమిత్ షా

'మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణవార్త చాలా బాధాకరం. ఆర్బీఐ గవర్నర్ నుంచి ఆర్థిక మంత్రి, దేశ ప్రధాన మంత్రి వరకు దేశ పాలనలో కీలక పాత్ర పోషించారు. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, మద్దతుదారులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా' అని ఎక్స్ లో పోస్ట్ చేశారు.

## నా గురువును కోల్పోయా : రాహుల్ గాంధీ

మన్మోహన్ సింగ్ మరణం పట్ల కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారరు. 'మన్మోహన్ సింగ్ దేశాన్ని అపారమైన జ్ఞానం, నిజాయితీతో నడిపించారు. ఆర్థికశాస్త్రంపై ఆయనకు ఉన్న లోతైన అవగాహన దేశానికి ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ టైంలో నేను ఒక గురువును, మార్గదర్శినిని కోల్పోయా. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి' అని పేర్కొన్నారు.

మన్మోహన్ విధానాలు పేదరికాన్ని తగ్గించాయి: ఖర్గే 'చరిత్ర ఎప్పుడూ మన్మోహన్ను కృతజ్ఞతతో గుర్తుపెట్టుకుంటుంది. దేశం దూరదృష్టి గల రాజనీతిజ్ఞుడిని, గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయింది. ఆయన ఆర్థిక సరళీకరణ విధానం, హక్కుల ఆధారిత సంక్షేమ నమూనా కోట్లాది మంది భారతీయుల జీవితాలను గాఢంగా మార్చివేసింది. వాస్తవంగా భారతదేశంలో మధ్యతరగతిని సృష్టించి కోట్లాది మంది పేదరికం నుండి బయటపడింది. అచంచలమైన అంకితభావంతో ఉన్నత స్థాయికి ఎదిగి, భారతదేశ ఆకాంక్షలను సాకారం చేసిన మేధావి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నా' అని తెలిపారు. మన్మోహన్ నిజాయితీ ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుంది: ప్రియాంకా గాంధీ 'మన్మోహన్ సింగ్ చేసిన గౌరవాన్ని రాజకీయాల్లో కొద్దిమంది మాత్రమే ప్రేరేపిస్తారు. అతని నిజాయితీ ఎల్లప్పుడూ మాకు స్ఫూర్తినిస్తుంది. దేశానికి సేవ చేయాలనే నిబద్ధతలో స్థిరంగా ఉన్న వ్యక్తిగా ఈ దేశాన్ని నిజంగా ప్రేమించేవారిలో అతను ఎప్పటికీ నిలుస్తాడు' అని పేర్కొన్నారు. దశాబ్దాలుగా దేశానికి సేవలందించారు: స్పీకర్ ఓం బిర్లా 'దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ జీ మరణం చాలా బాధాకరం. సమర్థుడైన పరిపాలకుడుగా, ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా దశాబ్దాలపాటు దేశానికి సేవలందించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేశప్రజలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా' అని తెలిపారు. ఇతర ప్రముఖుల సంతాపం మన్మోహన్ సింగ్ మరణం పట్ట దేశంలోని వివిధ రాజకీయ వేత్తలు, ప్రముఖులు సంతాపం తెలిపారు. వారిలో పారిశ్రామిక వేత్త గౌతం అదానీ, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు రాజనాథ్ సింగ్, నిర్మలా సీతారామన్ సహా పలు రాష్ట్రాల సీఎంలు సంతాపం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ఏర్పాటు మనోహ్మన్‌సింగ్ సహకారం మరువలేనిది - కేసీఆర్

భారత మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్‌కు తెలంగాణతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలిపారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు బీఆర్ఎస్ నేతలు హాజరై ఘన నివాళు లర్పిస్తారని అన్నారు. ఈ మేరకు కేసీఆర్ శుక్రవారం ఓ ప్రతిక ప్రకటన విడుదల చేశారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు గుర్తుచేశారు. కేటీఆర్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు బీఆర్ఎస్ పార్టీ ఎంపీల బృందం హాజరుకానుందని చెప్పారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ అమోఘమైన సేవలందించారని అన్నారు. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన తనకు వారితో వ్యక్తిగత అనుబంధం ఉందని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు.

వారెంతో స్థిత ప్రజ్ఞత కలిగిన దార్శనికులు అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం మరువరానిదని అన్నారు. తెలంగాణ కోసం పోరాడుతున్న సమయంలో తనకు, బీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని మన్మోహన్ సింగ్ నింపారని గుర్తుచేశారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో తనకు వారందించిన సహకారం మరువలేనని కేసీఆర్ అన్నారు. తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిందని అన్నారు. వారికి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, ఎంపీలను ఆదేశించానని కేసీఆర్ తెలిపారు.

## ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజ్ఞానం, వినయం, నిబద్ధతకు మన్మోహన్ సింగ్ ప్రతీకని కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా తీసుకొచ్చిన సంస్కరణల నుంచి ప్రధానమంత్రిగా దేశానికి వెలకట్టలేని సేవలందించారని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

## ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతాపం

మన్మోహన్ మృతిపట్ల ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ దివంగతులయ్యారని తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యానన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని, దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణల ఆద్యులలో ఆయన ఒకరని కొనియాడారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, యూజీసీ ఛైర్మన్‌గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మన్మోహన్ సింగ్ హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కింది. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఏపీ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం

భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణం పట్ల మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటన్నారు. పదేళ్లపాటు దేశ ప్రధానిగా గొప్ప సేవలందించారని ప్రశంసించారు. ఆర్బీఐ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా ఆర్థిక సంస్కరణలతో దేశ పురోభివృద్ధికి ఎంతగానో కృషిచేశారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్‌గా.. ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ గొప్ప మేధావి అని కొనియాడారు. దేశంలో పేదరికాన్ని పారదోలేందుకు డాక్టర్ మన్మోహన్ సింగ్ అసమాన సేవలందించారని, ఆయన కలకాలం ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. ఏ బాధ్యత నిర్వహించినా.. ప్రతి చోటా తనదైన ముద్ర కనబర్చారని గుర్తు చేశారు. ఆయన దార్శనికత ఎప్పటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మన్మోహన్‌సింగ్ మృతితో దేశం ఒక మహా నాయకుడిని కోల్పోయిందన్నారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కొరడాతో కొట్టుకున్న తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై

తమిళనాడులో డీఎంకే ప్రజావ్యతిరేక పాలనను నిరసిస్తూ తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై కొరడా దెబ్బలు కొట్టుకున్నాడు. అన్నా యూనివర్శిటీలో ఓ విద్యార్థినిపై లైంగిక వేధింపుల కేసులో న్యాయం చేయాలంటూ వినూత్న నిరసన తెలియజేశారు. చొక్కావిప్పి స్వయంగా కొరడా తీసుకొని తన ఒంటిపై ఆరు కొరడా దెబ్బలను అన్నామలై కొట్టుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

తమిళనాడులో డీఎంకే పార్టీ అధికారం కోల్పోయే వరకు చెప్పులు ధరించబోనని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై పంతం పట్టిన విషయం తెలిసిందే. డీఎంకే ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు 48రోజుల పాటు ఉపవాస దీక్ష చేస్తానని అన్నారు. చెన్నైలోని అన్నా యూనివర్శిటీలో ఇంజనీరింగ్ విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ఈ ఘటనను వ్యతిరేకిస్తూ కొద్దిరోజులుగా యూనివర్శిటీ దగ్గర విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై స్పందించిన అన్నామలై అధికార పార్టీపైన నిప్పులు చెరిగారు. కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని పోలీసులు ఎలా లీక్ చేస్తారని మండిపడ్డారు. బాధితుల మనోభావాలు మరింత దెబ్బతినేలా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు.

లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడిగా ఉన్న జ్ఞానశేఖరన్ పైన రౌడీషీట్ ఎందుకు తెరవలేదని పోలీసులను ప్రశ్నించారు. డీఎంకేతో నిందితుడికి సంబంధాలే అందుకు కారణమని ఆరోపించారు. పక్కా ప్రణాళికతోనే కేసును పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నామలై మండిపడ్డారు. ఇదిలాఉంటే.. విద్యార్థినిపై లైంగిక దాడి ఘటనకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని జాతీయ మహిళా కమిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే నిందితుడు జ్ఞానశేఖరన్ పై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్ ల కాపీలు, అటువంటి కేసులలో తీసుకున్న చర్యల వివరాలను పంపాలని కమిషన్ డీజీపీని కోరింది.





# తండ్రితో గొడవ పడి బ్లేడు మింగేసిన 20 ఏళ్ల యువకుడు..

న్యూ ఢిల్లీ ,27 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): డిప్రెషన్‌కు గురైన అనేక మంది ఇంట్లో ఎప్పుడూ మూడీగా, ఏడుస్తూ కూర్చుంటారు. ఏదో కోల్పోయినట్లు, వారి జీవితమే ముగిసిపోయినట్లుగా మొహం పెడుతుంటారు. అలాగే ముఖం పెట్టాడు ఢిల్లీకి చెందిన 20 ఏళ్ల యువకుడు. ఎంతో ఉత్సాహంగా ఉండాల్సిన అతడు మూడీగా ఉండడం చూసి తండ్రి ఏమైందని ప్రశ్నించాడు. కానీ యువకుడు మాత్రం చప్పుడు చేయలేదు. దీంతో తండ్రి తిట్టగా.. ఇద్దరి మధ్య వాగ్వాదం చెలరేగింది. దీంతో తండ్రిపై కోపంతో ప్రాణాలు తీసుకోవాలనుకున్నాడు.

అనుకున్నదే తడవుగా ఇంట్లోకి వెళ్లి చనిపోయేందుకు ఏమైనా దొరుకుతుందా అని వెతికాడు. ఈక్రమంలోనే షేవింగ్ రేజర్ కనిపించగా.. దాన్ని రెండు ముక్కలు చేశాడు. ఆపై ఒక దాని తర్వాత ఒకదాన్ని తీసుకుని మింగేశాడు. ఎంతో కష్టంగా వాటిని మింగగా.. ఒకటి పెద్ద పేగులో తట్టుకుంది. మరొకటి కడుపులో ఇరుక్కుపోయింది. దీంతో తీవ్రమైన కడుపు నొప్పి రాగా యువకుడు ఏడవడం ప్రారంభించాడు. విషయం గుర్తించిన తల్లి ఏమైందని ప్రశ్నించగా జరిగిందంతా చెప్పాడు. దీంతో ఆమె హుటాహుటిన అతడిని స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తీసుకు వెళ్లింది.

వెంటనే వైద్యులు స్కానింగ్ చేసి కడుపులో ఏయే భాగాల్లో రెండు బ్లేడులో ఉన్నాయో గుర్తించారు. ఒక్కో దాన్ని ఒక్కో ఆపరేషన్ చేసి తీసేస్తే బాగుంటుందని భావించారు. ఇదే విషయాన్ని యువకుడి తల్లితండ్రులకు చెప్పగా.. వారు కూడా ఓకే చెప్పారు. ఇలా రెండు సార్లు ఆపరేషన్ చేసిన వైద్యులు యువకుడి కడుపులో నుంచి రెండు బ్లేడు ముక్కలను తొలగించారు. అలాగే యువకుడు మానసికంగా వేదనకు గురవుతున్నాడని.. చికిత్స అవసరం అని సూచించారు.

తీవ్ర డిప్రెషన్‌కు గురి కావడం వల్లే అతడు ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని కూడా వైద్యులు చెప్పుకొచ్చారు. డిప్రెషన్ పూర్తిగా తగ్గే వరకు చికిత్స ఇప్పిస్తేనే అతడు ప్రాణాలతో ఉంటాడని.. లేకపోతే అతడిని బతికించడం కష్టం అని వివరించారు. అది విన్న తల్లి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపింది. తన కుమారుడి కడుపులో ఉన్న బ్లేడులను తొలగించి కొడుకుని కాపాడడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వివరించింది. అలాగే ముందు ముందు మరింత జాగ్రత్తగా ఉండి తమ కుమారుడి డిప్రెషన్ పోగొట్టేందుకు ఏమైనా చేస్తానని వెల్లడించింది.




# ప్యాకెటో ఫుడ్ డెలివరీ యాప్ ను ప్రారంభించిన అమరావతి కృష్ణారెడ్డి....

నెల్లూరు ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): నెల్లూరు నగరంలోని స్థానిక చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు నందు గల సితార హెూటల్ నందు హేమచంద్ర ఆధ్వర్యంలో ప్రారంభించనున్న ప్యాకెటో ఫుడ్ డెలివరీ యాప్ ను ఆంధ్రప్రదేశ్ హెూటల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నెల్లూరు జిల్లా అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వాడుకలోనున్న అతికొద్ది యాప్ల ద్వారా ఇబ్బందులు ఏర్పడుతున్న తరుణంలో హేమచంద్ర ఆధ్వర్యంలో ప్యాకెటో యాప్ ను నెల్లూరు నగరంలోని ప్రతి హెూటల్ యజమాని చేరవలసిందిగా పిలుపునిచ్చారు యజమానులకు సరసమైన అందుబాటు రేట్లలో తీసుకువచ్చారని కావున నెల్లూరు జిల్లాలోని హెూటల్ యజమానులు సహకరించవలసిందిగా కోరారు తదనంతరం హేమచంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం నెల్లూరు వరకు ప్రారంభిస్తున్నామని త్వరలో అన్ని జిల్లాలతో పాటు ఆంధ్ర రాష్ట్రం మొత్తం తెలంగాణ ప్రాంతంలో కూడా ప్రారంభిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమానికి నెల్లూరు నగరంలోని అన్ని హెూటల్ యజమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూల సుబ్బారావు, దోర్నాల హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.....

# ఆరోగ్య క్రాంతి



## లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే.. వీటిని తీసుకోవాల్సిందే..!


హెల్త్ న్యూస్ ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): మన శరీరం లోపలి అతి పెద్ద అవయవాల్లో లివర్ మొదటి స్థానంలో ఉంటుంది. ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకుంటేనే లివర్ పనితీరు సరిగ్గా ఉంటుంది. మనం తీసుకునే ఆహారం లివర్ విషయంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. మనం తినే ఆహారం ప్రభావం లివర్‌పై పడుతుంది. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు లివర్‌కు మేలు చేస్తాయి. కానీ అనారోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటే లివర్ పాడవుతుంది. లివర్‌కు అవసరమైన పోషకాలను ఎప్పటికప్పుడు అందిస్తుండాలి. అలాగే తగినన్ని నీళ్లను కూడా తాగాల్సి ఉంటుంది. దీంతో లివర్‌లో ఉన్న వ్యర్థాలు బయటకు పోతాయి. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. అయితే లివర్ ఆరోగ్యంగా ఉండేందుకు గాను పలు ఆరోగ్య సూత్రాలను పాటించాల్సి ఉంటుంది. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**నీళ్లు..**

కొందరు పని ఒత్తిడిలో పడి లేదా ఇతర కారణాల వల్ల రోజుకు తగినన్ని నీళ్లను తాగలేకపోతుంటారు. అయితే ఇలా జరిగితే లివర్‌లో వ్యర్థాలు పేరుకుపోతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. రోజుకు తగినన్ని నీళ్లను తాగితేనే లివర్ పనితీరు సరిగ్గా ఉంటుంది. లివర్‌లో ఉన్న టాక్సిన్లు సులభంగా బయటకు పోయి లివర్ క్లీన్ అవుతుంది. లివర్ పనితీరు సరిగ్గా ఉంటే శరీరంలోని ఇతర అవయవాలు కూడా సరిగ్గా పనిచేస్తాయి. దీంతో మనం రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉంటాం. కొందరు జంక్ ఫుడ్‌ను అధికంగా తింటుంటారు. ముఖ్యంగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, చక్కెర పదార్థాలు, రీఫైన్డ్ పిండి పదార్థాలను అధికంగా తింటారు. దీని వల్ల లివర్‌పై అధికంగా భారం పడుతుంది. కనుక ఇలాంటి ఆహారాలను తినడం పూర్తిగా తగ్గించాలి. లేదా మానేయాలి. దీంతో పనితీరు సరిగ్గా ఉంటుంది.

**ఆరోగ్యకరమైన కొవ్వులు..**

అవకాడోలు, ఆలివ్ ఆయిల్, నట్స్ వంటి ఆహారాల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి వాపులను తగ్గిస్తాయి. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో లివర్‌లో ఉన్న వ్యర్థాలు బయటకు పోయి లివర్ క్లీన్ అవుతుంది. కనుక ఈ ఆహారాలను తప్పకుండా తీసుకోవాలి. నిమ్మ, నారింజ వంటి పండ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లోని వ్యర్థాలను బయటకు పంపడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి. కనుక వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. గ్రీన్ టీలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగానే ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో లివర్ డ్యామేజ్ అవకుండా ఉంటుంది. అలాగే లివర్ పనితీరు మెరుగు పడుతుంది. కనుక రోజుకు ఒకటి లేదా రెండు కప్పుల గ్రీన్ టీని సేవిస్తుంటే లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.



**పసుపు..**

మనం నిత్యం వంటల్లో పసుపును వాడుతుంటాం. అయితే దీన్ని నేరుగా తీసుకునే ప్రయత్నం చేయాలి. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. దీంతో పైత్య రసం ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా లివర్ క్లీన్ అవుతుంది. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. రాత్రి పూట పాలలో పసుపు కలిపి తాగితే ఎంతో ప్రయోజనం ఉంటుంది. అలాగే క్యాలిఫ్లవర్, క్యాబేజీ వంటి ఆహారాలను తరచూ తింటుండాలి. ఇవి కూడా లివర్‌ను క్లీన్ చేయడంలో ఎంతగానో సహాయ పడతాయి. లివర్ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. వెల్లుల్లిల్లో సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి లివర్ ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తాయి. దీంతో శరీరంలో ఉన్న వ్యర్థాలను లివర్ సులభంగా బయటకు పంపిస్తుంది. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకుంటూ జాగ్రత్తలను పాటించడం వల్ల లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

## పొట్ట దగ్గరి కొవ్వును మంచులా కరిగించండి ఇలా..

హెల్త్ న్యూస్ ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): అధిక బరువు సమస్యతో చాలా మంది ఇబ్బందులు పడుతుంటారు. కొందరికి శరీరం అంతా సన్నగానే ఉంటుంది. కానీ పొట్ట మాత్రం లావుగా ఉంటుంది. దీంతొ పొట్టను కరిగించుకునేందుకు నానా యాతన పడుతుంటారు. అందులో భాగంగానే అనేక రకాల మార్గాలను పాటిస్తుంటారు. వ్యాయామం చేయడం, డైట్‌ను పాటించడం చేస్తుంటారు. అయినప్పటికీ ఫలితం ఉండడం లేదని వాపోతుంటారు. అయితే పొట్ట దగ్గరి కొవ్వు కరిగి పొట్ట ఫ్లాట్ మారాలన్నా, నడుము నాజూగ్గా కనిపించాలన్నా అందుకు గాను పలు డ్రింక్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. వీటిని తయారు చేసేందుకు డబ్బు ఖర్చు చేయాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే సహజసిద్ధమైన పదార్థాలతోనే ఈ డ్రింక్స్‌ను తయారు చేయవచ్చు. వీటిని రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో పొట్ట దగ్గరి కొవ్వు సులభంగా కరిగిపోతుంది. ఇక ఆ డ్రింక్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**జీలకర్ర, వాము..**

అధిక బరువును, పొట్ట దగ్గరి కొవ్వును కరిగించడంలో జీలకర్ర ఎంతగానో పనిచేస్తుంది. జీలకర్రను ఒక టేబుల్ స్పూన్ మోతాదులో తీసుకుని రాత్రిపూట నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీళ్లను అలాగే మరిగించాలి. తరువాత నీటిని గోరు వెచ్చగా ఉండగానే వడకట్టి తాగేయాలి. పరగడుపునే ఈ పానీయాన్ని తాగాల్సి ఉంటుంది. ఇలా రోజూ చేస్తుంటే కొద్ది రోజులకు కచ్చితంగా మార్పు వస్తుంది. పొట్ట దగ్గరి కొవ్వు కరిగిపోతుంది. జీలకర్ర జీర్ణక్రియను పెంచుతుంది. మెటబాలిజం పెరిగేందుకు సహాయ పడుతుంది. దీంతో పొట్ట దగ్గరి కొవ్వు కరిగిపోతుంది. కనుక పొట్ట ఫ్లాట్‌గా మారాలని కోరుకునే వారు జీలకర్ర నీళ్లను తాగుతుంటే ఫలితం ఉంటుంది. అలాగే వాము నీళ్లను కూడా ఇదే విధంగా తీసుకోవచ్చు. వాము నీళ్లను తాగడం వల్ల పొట్ట దగ్గరి కొవ్వు కరగడంతోపాటు కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. కొవ్వు కరిగే ప్రక్రియ వేగవంతం అవుతుంది. దీని వల్ల పొట్ట దగ్గరి కొవ్వును సులభంగా కరిగించుకోవచ్చు.

**గ్రీన్ టీ, తేనె, నిమ్మరసం..**

గ్రీన్ టీలో తులసి ఆకులను వేసి మరిగించి తాగడం వల్ల పొట్ట దగ్గరి కొవ్వును సులభంగా వేగంగా కరిగించుకోవచ్చు. ఈ డ్రింక్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మెటబాలిజంను పెంచుతాయి. దీంతో ఒత్తిడి తగ్గుతుంది. కొవ్వు వేగంగా కరుగుతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వును కరిగించడంలో ఈ పానీయం ఎంతగానో పనిచేస్తుంది. కనుక దీన్ని కూడా రోజూ ఉదయం తాగవచ్చు. అదేవిధంగా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త తేనె, నిమ్మరసం కలిపి ఉదయం పరగడుపునే తాగుతున్నా కూడా పొట్ట దగ్గరి కొవ్వును కరిగించుకోవచ్చు. ఈ మిశ్రమం జీర్ణశక్తిని పెంచుతుంది. మెటబాలిజంను వేగవంతం చేస్తుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. పొట్ట దగ్గరి కొవ్వు కరిగిపోతుంది. అయితే గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారు మాత్రం ఈ మిశ్రమాన్ని డాక్టర్ సూచన మేరకు తాగాల్సి ఉంటుంది.



**పసుపు పాలు, మెంతుల నీళ్లు..**

రాత్రి పూట నిద్రకు ముందు కొవ్వు తీసిన పాలను గోరు వెచ్చగా చేసి ఒక గ్లాస్ తీసుకుని అందులో పాలను పోసి దాంట్లో పసుపు కలిపి తాగాలి. ఇలా రోజూ తాగుతుంటే పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు వాపులను తగ్గిస్తాయి. మెటబాలిజంను పెంచుతాయి. దీంతో మనం రాత్రి నిద్రించి ఉన్నప్పటికీ కొవ్వు కరిగిపోతుంది. ఈ మిశ్రమం కూడా అధిక బరువును తగ్గించేందుకు, పొట్ట దగ్గరి కొవ్వును కరిగించేందుకు అద్భుతంగా పనిచేస్తుంది. అలాగే రాత్రిపూట మెంతులను నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం ఆ నీళ్లను పరగడుపునే తాగుతుండాలి. ఈ నీళ్లను తాగితే కొవ్వు మెటబాలిజం పెరుగుతుంది. అలాగే ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. పొట్ట దగ్గరి కొవ్వు సులభంగా కరిగిపోతుంది. ఇలా ఈ పానీయాలను తీసుకోవడం వల్ల పొట్ట దగ్గరి కొవ్వును సులభంగా కరిగించుకోవచ్చు.

# మెల్‌బోర్న్ టెస్టు రెండో రోజు మూడవ సెషన్‌లో అనూహ్య పరిణామం

స్పోర్ట్స్ న్యూస్ ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): మెల్‌బోర్న్ టెస్టు రెండో రోజు మూడవ సెషన్‌లో అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. ఆఖరి క్షణాల్లో వరుసగా ఇండియా మూడు వికెట్లను కోల్పోయింది. హాఫ్ సెంచరీ చేసిన జైస్వాల్ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత బోలాండ్ బౌలింగ్‌లో కోహ్లీ క్యాచ్ ఇచ్చి




వెనుదిరిగాడు. 153 రన్స్‌కు రెండు వికెట్లు కోల్పోయి.. స్థిరంగా ఆడుతున్నట్లు కనిపించిన ఇండియా అకస్మాత్తుగా మరో రెండు వికెట్లను చేజార్చుకున్నది. నైట్‌వాచ్‌మెన్‌గా వచ్చిన ఆకాశ్ దీప్ కూడా పెవిలియన్ బాటపట్టాడు. 13 బంతులు ఆడిన అతను డకౌట్ అయ్యాడు. ప్రస్తుతం పంత్, జడేజా క్రీజ్‌లో ఉన్నారు. మూడవ వికెట్‌కు కోహ్లీ, జైస్వాల్ మధ్య 102 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. జైస్వాల్ రనౌట్ అయిన కొన్ని బంతుల తేడాలోనే కోహ్లీ ఔటయ్యాడు. జైస్వాల్ 82, కోహ్లీ 36 రన్స్ చేసి నిష్క్రమించారు. నైట్‌వాచ్‌మెన్ ఆకాశ్ దీప్ డకౌట్ అయ్యాడు. బోలాండ్ అతన్ని ఔట్ చేశాడు. టీ బ్రేక్‌కు ముందు రాహుల్, రోహిత్ ఔటయ్యారు. ఆస్ట్రేలియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 474 రన్స్ స్కోర్ చేసిన విషయం తెలిసిందే. దీంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి.. ఇండియా 5 వికెట్ల నష్టానికి 164 రన్స్ చేసింది. పంత్ 6, జడేజా 4 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

# ఐపీఎల్ వద్దంది.. ఆసీస్ ముద్దంది.. కట్ చేస్తే.. 12 ఫోర్లు, 4 సిక్సర్లతో పెను తుఫాన్

స్పోర్ట్స్ న్యూస్ ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ఆ ప్లేయర్ టీ20లకు పనికి రాదని ఇండియన్ ప్రీమియర్ లీగ్ వద్దంది.. కానీ ఆస్ట్రేలియా మాత్రం అతడే ముద్దంది. జట్టులో చోటు ఇచ్చింది. కట్ చేస్తే.. తన సత్తా చాటుతూ తాజా మరో సెంచరీ




చేశాడు ఈ ఆటగాడు. మరి అతడెవరో ఇప్పుడు తెలుసుకుందామా..బిగ్ బాష్ లీగ్ 11వ మ్యాచ్ రికార్డులకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో సిడ్నీ సిక్సర్స్ 8 వికెట్ల తేడాతో మెల్‌బోర్న్ స్టార్స్‌పై అద్భుత విజయం సాధించింది. 195 పరుగుల భారీ లక్ష్యాన్ని సిడ్నీ జట్టు సాధించడమే పెద్ద విషయం అయితే.. తొలిసారిగా సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో టీ20ల్లో ఇంత పెద్ద లక్ష్యాన్ని ఛేదించడం జేమ్స్ విన్స్ వల్లే సాధ్యమైంది. ఈ ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్ సిడ్నీ సిక్సర్స్‌కు ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. అంతేకాదు 58 బంతుల్లో అజేయంగా 101 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు.జేమ్స్ విన్స్ అద్భుత సెంచరీ..
జోష్ ఫిలిప్పితో కలిసి జేమ్స్ విన్స్ సిడ్నీ సిక్సర్ల జట్టుకు మంచి ఆరంభాన్ని అందించాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 48 బంతుల్లో 83 పరుగులు జోడించారు. 23 బంతుల్లో 42 పరుగులు చేసి ఫిలిప్పి ఔట్ అయినప్పటికీ విన్స్ మరో ఎండ్‌లో గట్టిగా నిలబడ్డాడు. ఈ క్రమంలోనే 12 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో సెంచరీ పూర్తి చేసి జట్టును గెలిపించాడు. చివర్లో జోర్డాన్ సిల్క్ 19 బంతుల్లో అజేయంగా 34 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలో మొత్తంగా 74 ఇన్నింగ్స్‌లు ఆడిన విన్స్ 1 సెంచరీ, 10 అర్ధ సెంచరీలతో 2088 పరుగులు చేశాడు.బెన్ డకెట్ ఇన్నింగ్స్ వృథా.. మెల్‌బోర్న్ స్టార్స్ ఇన్నింగ్స్ విషయానికొస్తే.. ఇంగ్లాండ్ ఓపెనర్ బెన్ డకెట్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఈ ఆటగాడు 29 బంతుల్లో 68 పరుగులు బాదాడు. బెన్ డకెట్ తన ఇన్నింగ్స్‌లో వరుసగా 6 ఫోర్లు కొట్టడం విశేషం. ఈ క్రమంలో డకెట్ స్ట్రైక్ రేట్ 234.48గా ఉంది. మ్యాక్స్‌వెల్ కూడా 17 బంతుల్లో 32 పరుగులు చేసి రాణించాడు. వీరిద్దరి సాయంతో జట్టు 20 ఓవర్లలో 194 పరుగులు చేయగలిగింది. అయితే ఈ స్కోరు సిడ్నీ సిక్సర్లకు చాలా తక్కువగా అనిపించింది. ఈ టోర్నీలో ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ సిడ్నీ సిక్సర్స్ విజయం సాధించింది. కాగా మెల్‌బోర్న్ స్టార్స్ ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోవడం గమనార్హం.

# మన్మోహన్ సింగ్‌కు టీమ్ఇండియా ఘన నివాళి.. నల్ల బ్యాండ్‌లతో బరిలోకి

స్పోర్ట్స్ న్యూస్ ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా




పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నారు. ప్రస్తుతం మెల్‌బోర్న్‌లో ఉన్న భారత క్రికెట్ జట్టు సైతం మన్మోహన్‌కు నివాళులర్పించింది.
ఆయన గౌరవార్థం మెల్‌బోర్న్ టెస్ట్‌లో రెండో రోజు టీమ్ ఇండియా ఆటగాళ్లంతా చేతికి నల్లబ్యాండ్‌లు ధరించి బరిలోకి దిగారు. ఈ మేరకు ఆటగాళ్లు నల్ల బ్యాండ్‌లతో ఉన్న ఫొటోలను బీసీసీఐ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ రెండో రోజు టీమ్ ఇండియా రెండు వికెట్లు కోల్పోయి 103 పరుగులు చేసింది. ఓపెనర్ జైశ్వాల్ ఆఫ్ సెంచరీ చేశారు. ఆస్ట్రేలియా 474 రన్స్‌కు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆలౌటైంది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పీవీ సింధు దంపతులు



స్పోర్ట్స్ న్యూస్ ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు దర్శించుకున్నారు. తన భర్త వెంకట దత్తసాయి , ఇతర కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఉదయం శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న సింధు దంపతులకు టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సింధు దంపతులు స్వామి వారి అభిషేక సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వారికి పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.కాగా, పీవీ సింధు – వెంకట దత్తసాయి వివాహం ఈనెల 22న ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఓ సరస్సులో 21 ఎకరాల్లో విస్తరించిన ఒక దీవిలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ జంట ఒక్కటైంది. ఇక పెళ్లికి సంబంధించిన ఫొటోలను కూడా సింధు సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా జరిగింది. పెళ్లి, రిసెప్షన్‌కు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# సెమీస్‌కు బెంగాల్



స్పోర్ట్స్ న్యూస్ ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ప్రతిష్టాత్మక ఫుట్‌బాల్ టోర్నీ సంతోష్ ట్రోఫీలో పశ్చిమ బెంగాల్ జట్టు సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లింది. బుధవారం హైదరాబాద్‌లోని డెక్కన్ ఏరీనా వేదికగా జరిగిన మ్యాచ్‌లో బెంగాల్.. 3-1తో ఒడిషాను ఓడించింది. ఈ టోర్నీలో బెంగాల్ సెమీస్‌కు చేరడం ఇది 52వ సారి కావడం విశేషం. ఒడిషా తరఫున రాకేశ్ ఓరమ్ 25వ నిమిషంలో తొలి గోల్ చేసి ఆ జట్టును ఆధిక్యంలోకి తీసుకొచ్చినా ఆ తర్వాత బెంగాల్ పుంజుకుంది. రాబో హన్స్‌డ రెండు గోల్స్ చేయగా సబ్‌స్టిట్యూట్ మనోటాస్ మాఝి ఒక గోల్ చేశాడు.



# సినిమా న్యూస్

## న్యూ ఇయర్ స్పెషల్.. 'మ్యాడ్ స్క్వేర్' నుంచి సెకండ్ సింగిల్



మూవీ న్యూస్ ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్): టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రస్తుతం సీక్వెల్స్‌తో హిట్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఏడాది టిల్లు స్క్వేర్‌తో హిట్ కొట్టిన నాగవంశీ.. మరో క్రేజీ సినిమాకు సీక్వెల్ తీసుకోస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో వస్తున్న తాజా చిత్రం మ్యాడ్ స్క్వేర్. సూపర్ హిట్ చిత్రం మ్యాడ్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం వస్తుంది.ఫస్ట్ పార్ట్‌లో నటించిన జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్, సంతోష్ శోభన్ సోదరుడు సంగీత్ శోభన్‌తో పాటు మరికొంత నటులు ఈ సినిమాలో కూడా నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే లడ్డుగాని పెళ్లి అనే పాట విడుదలై చార్ట్ బస్టర్‌గా నిలిచింది. తాజాగా మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్‌ను రేపు ప్రకటించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. క త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను వెల్లడించనున్నారు. ఈ మూవీకి కల్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.

## అతడు అన్న మాటలు ఏడేండ్లు బాధించాయి : ఏఆర్ రెహమాన్




మూవీ న్యూస్ ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): దిగ్గజ సంగీత దర్శకుడు ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహమాన్ వివాదాస్పద వార్తలకు వ్యాఖ్యలకు దూరంగా ఉంటాడన్న విషయం తెలిసిందే. అయితే మొన్నటివరకు సైలెంట్‌గా ఉన్న అతడి జీవితం విడాకుల వార్తతో ఒక్కసారిగా హాట్ టాపిక్ అయ్యింది. తన భార్య సైరా భానుతో విడిపోతున్నట్లు ఏఆర్ రెహమాన్ ప్రకటించడంతో అందరూ ఒక్కసారిగా షాక్ తిన్నారు. దీంతో ఈ వివాదం సద్దుమణగకముందే రెహమాన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.ఒక ఇంటర్వ్యూలో భాగంగా రెహమాన్ మాట్లాడుతూ.. తన కెరీర్‌లో ఎదురైన చేదు సంఘటనలు గుర్తు చేసుకుని కాస్త ఎమోషనల్ అయ్యాడు. ఈ ఘటన 1985-1986 మధ్యలో జరిగింది. ఈ ఘటన తర్వాత నాలో చాలా మార్పులు వచ్చాయి అంటూ ఏఆర్ అన్నారు.నేను సంగీత దర్శకుడిగా ఎదుగుతున్న సమయంలో ఓ గిటారిస్ట్ నా వద్దకు ఫుల్‌గా తాగి వచ్చి.. నీకు సంగీతం వచ్చా.. నువ్వు ఏం ప్లే చేస్తున్నావు.. నువ్వు చేసేది సినిమాకు సంబంధించింది అంటూ కామెంట్ చేశాడు. అతడు అలా అనడంతో చాలా ఎమోషనల్ అయ్యాను. అయితే అతడి మాటలు నేను అర్థం చేసుకోవడానికి నాకు వారం పట్టింది. ఆ సమయం నాకు బాగా బాధగా అనిపించింది. ఈ విషయం నేను తర్వాత ఆలోచించినప్పుడు అతడు చెప్పింది నిజమేననిపించింది. నేను ఎవరి కోసం అయితే వర్క్ చేస్తున్నానో ఆ కంపోజర్ల ప్రభావం నాపై ఉంటుందని తర్వాత తెలిసింది. దీంతో తన స్టైల్ ఎలా మార్చుకుంటే బాగుంటుందని ఫోకస్ చేశాను. ఈ విషయం మ్యూజిక్ విషయంలో నా స్టైల్ మార్చుకునేలా చేసింది. అయితే అతడు అన్న మాటలు మాత్రం మర్చిపోవడానికి, బాధలోనుంచి బయటకు వచ్చేందుకు దాదాపు ఏడు సంవత్సరాలు పట్టిందని రెహమాన్ తెలిపారు.

## పూజా ఇదేం మాస్ విధ్వంసం బాబోయ్..!



మూవీ న్యూస్, ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): గత రెండేళ్లుగా పూజా కి అసలే మాత్రం టైం కలిసి రాలేదు. ఐతే అమ్మడు మాత్రం ఏమాత్రం కాన్ఫిడెన్స్ లూజ్ అవ్వకుండా ఉంటూ వచ్చింది.బుట్ట బొమ్మ పూజా హెగ్డే కెరీర్ దాదాపు ముగిసింది.. ఇక అమ్మడు ఏం చేసినా అవకాశాలు రావనుకున్న వారందరికీ ఆమె చేస్తున్న సినిమాల లిస్ట్ చూసి ప్యూజులు అవుట్ అయ్యాయి. తెలుగులో రాధే శ్యాం, ఆచార్య.. తమిళ్ లో బీస్ట్.. హిందీలో కిసి కా భాయ్ కిసి కి జాన్ ఫలితాలన్నీ నిరాశ పరచడంతో పూజా హెగ్డే కెరీర్ రిస్క్ లో పడింది. గత రెండేళ్లుగా పూజా కి అసలే మాత్రం టైం కలిసి రాలేదు. ఐతే అమ్మడు మాత్రం ఏమాత్రం కాన్ఫిడెన్స్ లూజ్ అవ్వకుండా ఉంటూ వచ్చింది. ప్రస్తుతం బాలీవుడ్ లో షాహిద్ కపూర్ తో దేవా సినిమా చేస్తున్న పూజా హెగ్డే ఆ సినిమాతో తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది.ఐతే అనూహ్యంగా పూజాకి వరుస సినిమా ఛాన్స్ లు వస్తున్నాయి. ఇప్పటికే సూర్య రెట్రోలో ఛాన్స్ దక్కించుకున్న పూజా హెగ్డే నెక్స్ట్ దళపతి విజయ్ చివరి సినిమాలో కూడా అవకాశం పట్టేసుకుంది. అదే తమిళ్ లో లారెన్స్ తో కలిసి కాంచనా 4లో కూడా ఛాన్స్ పట్టేసిందని తెలుస్తుంది. కోలీవుడ్ లో ఒకేసారి 3 సినిమాల ఆఫర్ అందుకున్న పూజా బేబ్ ఆ సినిమాతో అదరగొట్టబోతుందని చెప్పొచ్చు. ఇక మరోపక్క హిందీలో కూడా పూజా నెక్స్ట్ వరుణ్ ధావన్ చేస్తున్న సినిమాలో కూడా ఆమె నటించబోతున్నట్టు తెలుస్తుంది.ఇదే కాకుండా తెలుగులో ఎస్.ఎల్.వి సినిమాస్ నిర్మిస్తున్న సినిమాలో దుల్కర్ సల్మాన్ హీరోగా చేస్తుండగా ఆ సినిమాలో కూడా పూజా హెగ్డే లక్కీ ఛాన్స్ పట్టేసిందట. ఇలా వరుసగా ఐదారు సినిమాలతో పూజా కంబ్యాక్ ఒక రేంజ్ లో ఉండబోతుందని అనిపిస్తుంది. మొన్నటిదాకా చేతిలో సినిమాలు లేక డైలమాలో ఉన్న పూజా ఇప్పుడు ఒకేసారి సినిమాలన్నీ రావడంతో ఫుల్ హ్యాపీగా ఉంది. పూజా హెగ్డే ఈ మాస్ విధ్వంసం చూస్తే మాత్రం ఫ్యాన్స్ అంతా కూడా ఫుల్ ఖుషి అవుతున్నారు.పూజా బేబీ ఈ సినిమాలతో మరోసారి తన సత్తా చాటనుంది. ఐతే ఇందులో కొన్ని పాత్ర ప్రాధాన్యత ఉన్న సినిమాలు కూడా ఉన్నట్టు తెలుస్తుంది. ఐతే పూజా హెగ్డే మాత్రం తన గ్లామర్ తో ఆడియన్స్ కి మరోసారి ట్రీట్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నట్టు తెలుస్తుంది. ఐతే అంతా బాగుంది కానీ అమ్మడు తెలుగులో కూడా వరుస సినిమాలు చేస్తే చూడాలని అమ్మడి తెలుగు ఫ్యాన్స్ కోరుతున్నారు.

## రెండు పార్టులుగా VD12




మూవీ న్యూస్ ,27 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.అయితే ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు నిర్మాత నాగవంశీ. ఆయన మాట్లాడుతూ.. వీడీ12 ప్రాజెక్ట్ రెండు పార్టులుగా రాబోతుందని ప్రకటించాడు. ఈ ఆలోచన సినిమా తీస్తున్న టైంలో రాలేదని.. షూటింగ్ స్టార్ట్ అవ్వకముందే ఈ ఆలోచన వచ్చినట్లు తెలిపాడు. అయితే ఈ రెండు పార్టులలో రెండు వేరు వేరు కథలు ఉంటాయని నాగవంశీ చెప్పుకొచ్చాడు. మరోవైపు ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చిలో తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాడు. ఒకవేళ ఆ టైంలో పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటే తమ సినిమాను వాయిదా వేయనునట్లు చెప్పుకొచ్చాడు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com